## డ్రైనేజీ సమస్యల
# పరిష్కారానికి చర్యలు

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



అశోక్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, డిసెంబర్ 13 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్, అశోక్‌నగర్‌లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అశోక్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనుల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొదాసు లక్ష్మీనారాయణ, కటార్ల భాస్కర్, రంగు మల్లికార్జున్‌గౌడ్, వంగేటి సంజీవరెడ్డి, రఘు, నాగేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ సీపీకి శుభాకాంక్షలు

రాచకొండ సీపీగా నియమితులైన సుధీర్‌బాబును బుధవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

***– కాప్రా, డిసెంబర్ 13***

# అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు..

**వేగంగా పూర్తి చేయండి.. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి**



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 13: మల్కాజిగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో జాప్యం వద్దని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అధికారులు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడతామని, అన్ని పార్టీల కార్పొరేటర్లు అధికారులకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి త్వరలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. అధికారులు ప్రజల భాగస్వామ్యంతో పెండింగ్ పనులను గుర్తించి, పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ రాజు, ఈఈ లక్ష్మణ్, ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ, ఏఎంసీ అజయ్‌కుమార్, డీసీపీ శ్రీనివాస్‌యాదవ్, డీపీఓ మల్లికార్జున్, వాటర్ వర్క్స్ జీఎం సునీల్, కార్పొరేటర్లు కొత్తపల్లి మీనాఉపేందర్ రెడ్డి, సునీతారాము యాదవ్, శ్రవణ్‌కుమార్, క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత, నాయకులు అమీనుద్దీన్, ఖలీల్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్ప మహాపడిపూజలో శ్రీనివాస్ గుప్తా, స్వాములు

రామంతాపూర్, డిసెంబర్ 13 : రామంతాపూర్‌లోని సాయి స్వామి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చన, అన్నదానం, భజన, తదితర కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కన్నెస్వామి గౌతమ్, బీఆర్‌ఎస్ నేత ప్రశాంత్‌గౌడ్, స్వాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశం.. సమస్య పరిష్కారానికి చర్యలు

రామంతాపూర్, డిసెంబర్ 13 : ఉప్పల్ డివిజన్‌లోని భరత్‌నగర్‌లో గత కొన్ని రోజులుగా మంచినీళ్ల పైప్‌లైన్‌లో డ్రైనేజీ వాటర్ వస్తుందని కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ..సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు సమస్యపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్యబాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు వెంటనే ప్రారంభించాలి



ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

రామంతాపూర్, డిసెంబర్ 13 : పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాలగీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ వల్ల పనులు ఆగిపోయాయని, కాంట్రాక్టర్లతో త్వరితగతిన ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరగుతున్నప్పుడు ఆ పనులను తప్పకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, కొండల్‌రెడ్డి, జగన్‌పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆలయ ఈఓ , సిబ్బంది



కాప్రాలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆ దేవాలయం ఎగ్జిక్యూటివ్ అధికారి కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు రవి మూర్తి శర్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌గౌడ్, తదిత రులు ఎమ్మెల్యే బండారిని కలిసి .. శాలువాతో సత్క రించారు. కొప్పులకుమార్ పాల్గొన్నారు. ***– కాప్రా, డిసెంబర్ 13***

## సెల్ టవర్‌ను తొలగించాలి..

రామంతాపూర్, డిసెంబర్ 13 : రామంతాపూర్ డివిజన్, బాలకృష్ణానగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న సెల్ టవర్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ కాలనీవాసులు సైదయ్య యాదయ్య, అల్లాడి నిరంజన్ గౌడ్, చిలుకమ్మ, తదితరులు బుధవారం ఉప్పల్ డీసీని కలిసి వినతి పత్రం సమర్పించారు. టవర్ ఏర్పాటు వల్ల రేడియేషన్ వచ్చే ప్రమాదముందని, వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అంజలి, లక్ష్మి, రజనీ, ముత్తమ్మ, పుష్ప, దాసమ్మ పాల్గొన్నారు.

## షిరిడీనగర్ సమస్యలు పరిష్కరిస్తాం

**కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి**

కాప్రా, డిసెంబర్ 13: కాప్రా డివిజన్, శ్రీషిరిడీనగర్ కాలనీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిగూడ సమీపంలోని షిరిడీనగర్‌లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు , డ్రైనేజీ, తదితర సమస్యలను కార్పొరేటర్ పరిశీలించారు. కాలనీలోని రోడ్లు, ఇతర సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు.

## దివ్యాంగులకు పోటీలు..



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న చంద్రశేఖర్, పఠాన్ ఉమ్మర్‌ఖాన్

నేరేడ్‌మెట్, డిసెంబర్ 13: పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డురాదని మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం నేరేడ్‌మెట్ ఆర్కేపురం పుట్‌బాల్‌గ్రౌండ్‌లో దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలను హెల్లెన్‌కెల్లర్ ప్రిన్సిపాల్ పఠాన్ ఉమ్మర్‌ఖాన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడుతాయన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంలో జీవించాలని, వారికి అవసరమైన సంపూర్ణ సహాయసహకారాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఆటల పోటీల నిర్వహణలో కృషి చేస్తున్న సంక్షేమ అధికారులను, స్వచ్ఛంద సంస్థలను వారు అభినందించారు. ఈ కార్యక్రమానికి పావని, కిరణ్, శివకృష్ణ, టైగర్ నర్సింహ, వెంకట్, నాగమణి, వినయ్, దుర్గాప్రసాద్, భిక్షపతి, యాదగిరి, శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం..

మల్కాజిగిరి, డిసెంబర్ 13: అల్వాల్ సర్కిల్‌లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని వాటర్ వర్క్స్ మేనేజర్ రమేశ్ అన్నారు. బుధవారం వెంకటాపురం డివిజన్, బోరా కాలనీలో డ్రైనేజీ పూడికతీత పనులను మేనేజర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి, డిసెంబర్ 13 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్లు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని మధుసూదన్‌రెడ్డినగర్‌లో ఆమె పర్యటించి .. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మధుసూదన్‌రెడ్డినగర్‌లో శనిగరం కరుణాకర్ అధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో ఆమె పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బొడిగె రవీందర్, నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, సానెం రాజు గౌడ్, ధనుంజయ్యగౌడ్‌తో పాటు కాలనీవా సులు పాల్గొన్నారు.



మధుసూదన్‌రెడ్డినగర్‌లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి , కరుణాకర్

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA: AT HYDERABAD CRIMINAL PETITION NO.5516 OF 2023**

Between:
Uppala Sridhar and others .... Petitioners
And
State of Telangana by PS Medchal and others ... Respondents
To
Smt V Dhana Laxmi W/o V Raj Kumar Aged about 47 years, Occ : Household R/o Hno 24-88/6/5/1A Anand Bagh, Malkajgiri, Hyderabad, Revenue Department, Secretariat, Hyderabad
Madam,
Please take notice that my Clients 1) Mr Uppala Sridhar 2) Mr Jeedipalli Ram Reddy 3) Mr Aakula Krishna Murthy 4) Mr B Sathya Narayana and 5) Mr G. Sanjeeva have filed Criminal Petition No 5516 of 2023 in the Honorable High Court for the State of Telangana at Hyderabad praying the Honorable High Court to quash the proceedings in CC No 379 of 2016 on the file of IX Metropolitan Magistrate, Medchal-Malkajgiri District at Medchal and the Honorable High Court was pleased to issue notice and permitted my client to issue personal notice by way of publication in the newspapers.
You are therefore required to take notice of the above case and cause appearance either in person or through Advocate in the above matter on or before 4th January, 2024.
The matter now stands posted to 4th January, 2024.

Sd/- **Peri Prabhakar,** Advocate.
Flat No. 102, Narvens Vaishno Sudhaam, H.No.6-3-1089 & 1089/A, Gulmohar Avenue, Somajiguda, Hyd- 500 082.
Mobile No.9849026415